# దశ

నిజం.. నిర్భయంగా..

02

ఆదివారం

24-8-2025

WWW.DASHANEWS.COM





## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

❖ సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్మభిక్షం భవన్, సీపీఐ కార్యాలయం లో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, దోరేపల్లి శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు అనంతుల మల్లేశ్వరి, చామల అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ డేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, ఎస్.కె పాషా, బూర సైదులు, దేశ గాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీమల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సర్కారు పేరు గొప్ప.. ఊరు దిబ్బ

❖ *బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్‌రెడ్డి విమర్శలు*



**దశ, హైదరాబాద్ :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలన పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్టుగా తయారైందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీని ప్రపంచ స్థాయి నాయకుడిగా, విశ్వగురుగా కీర్తిస్తూ భజన చేసే బీజేపీ లీడర్ల మాటల్లో డొల్లతనం పదేపదే బయటపడుతూనే ఉందని చెప్పారు. దేశంలో 11 ఏండ్ల మోదీ పాలనలో యూరియా కోసం ఇంకా చైనాపై ఆధారపడే దుస్థితి మారలేదని ధ్వజమెత్తారు. మేక్ ఇన్ ఇండియా అంటూ డబ్బా కొట్టుకుంటూ, జబ్బలు చరుచుకునే కేంద్రం పెద్దలు యూరియా దిగుమతిపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చెప్తున్న మేక్ ఇన్ ఇండియా ఏమైందని, కనీసం మన రైతుల పంటల కోసం అవసరమయ్యే యూరియా తయారు చేసుకునేలా కూడా పరిశ్రమలు నెలకొల్పకపోవడం వైఫల్యం కాదా..? అని నిలదీశారు. పాకిస్థాన్‌తో యుద్ధం కారణంగా చైనా నుంచి యూరియా దిగుమతిలో ఆటంకం ఏర్పడిందని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులను యూరియా కోసం క్యూలైన్లలో రోజుల తరబడి పడిగాపులు కాసేలా చేస్తున్నందుకు బీజేపీ నేతలు సిగ్గుపడాలని విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్‌తో యుద్ధం కారణంగా చైనా నుంచి యూరియా దిగుమతి చేసుకోలేకపోయామన్న రఘునందన్ వ్యాఖ్యలు చూసి జనం నవ్వుకుంటున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీటీమ్‌గా వ్యవహరిస్తూ... రేవంత్‌రెడ్డి చేతగానితనాన్ని కప్పిపుచ్చడం మానుకోవాలని హితవు పలికారు.



## ఆపదలో ఉన్న తోటి విద్యార్థికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న స్నేహితులు

**దశ సూర్యాపేట ప్రతినిధి అగస్టు 23 :** తమతో కలసి చదువుకుంటున్న తోటి విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవడం అభినందనీయమని స్పందన కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. స్పందన డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బిఎ గ్రూప్ విద్యార్థిని, విద్యార్థులు తమ తోటి విద్యార్థిని అయిన సూర్యాపేట పట్టణంలోని శాంతినగర్ కి చెందిన చింతలచెరువు కావ్య తండ్రి ఆరోగ్యం క్షీణించి కనీస వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకుని కావ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేణు, పులి అచ్యుతరామ శర్మ, ఎస్ ఎస్ రెడ్డి, సత్యనారాయణ లు అధ్యాపకులను విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల అధ్యాపకులు మల్లేష్, ధనుంజయ చారి, వెంకట్ రెడ్డి, సునీల్, నాగ్య , విజయ్, విజయ్ చంద్ర, సాయి కుమార్, నాగరాజు, శిరీన్, కిరణ్ అధ్యాపకులు, భాగస్వాములయ్యారు.

## సూర్యాపేట శంభో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రాణాన్ని మరింత శక్తివంతంగా చేసే ప్రక్రియ శంభో క్రియ అని సూర్యాపేట శంభో లైఫ్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద శంభో లైఫ్ ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శంకర్ విలాస్ సెంటర్ సమీపంలోని శంభో ప్రాణ శుద్ధి కేంద్రంలో ప్రతి రోజు ఉచితంగా శంభో క్రియ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధకులు మాశెట్టి భాస్కర్ కవిత, దారం శ్రీనివాస్ రోజా, కొణతం కల్పన విజయ్ రెడ్డి, రుద్రంగి కుటుంబరావు, గుండా హరినాథ్, కొండ్లే రంగయ్య, దేవరశెట్టి అన్వేష్, గోనె విజయమ్మ, బంటు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరనిలోటు



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రం లో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు అమరవీరులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటాని కి ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజారామ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోటా రామస్వామిలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి సతీష్, నరసయ్య , ప్రతాప్, నాగయ్య , బిక్షం , సతీష్, శ్రీను, హైమద్, నరేష్, నజీర్, సైదులు, మహేష్, వెంకన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

**దశ, మోతె :** మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపికకు మండల పరిధిలోని అండర్ 14 నుంచి 17వరకు బాల బాలికలు పాల్గొన వచ్చునని మండల విద్యాధికారి కె గోపాల్ రావు చెప్పారు.శనివారం మండల మనవ వనరుల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ మండల స్థాయి పాఠశాలల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు కబడ్డీ, ఖో ఖో, వాలి బాల్ టోర్నమెంట్ కు ఆగస్టు 26 మోతె లో ని ఎస్ జి యఫ్ జడ్పి హెచ్ ఎస్ నామవరం ఉదయం 9 గంటల వరకు తమ బోనాపైడ్ సర్టిఫికెట్ తో హాజరు కావాలని తెలిపారు. అండర్ 14 బాల బాలికలు 112012 తరువాత జన్మించిన వారు 6 వ తరగతి నుంచి ఆ పైన తరగతి కి చెందిన కబడ్డీ క్రీడాకు బరువు బాలికలు 48 కేజీలు మించి బాలుర 51 కేజీలు మించి ఉండరాధని, అండర్ 17 బాల బాలికలు 112009 తరువాత జన్మించిన వారు అయి ఉండాలని 6 వ తరగతి ఆ పైన కబడ్డీ క్రీడా కు బాల బాలికలు 55 కేజీలకు మించకూడదని చెప్పారు.

## సిగ్నల్స్ లేని సూర్యాపేటకి తానే సిగ్నల్

❖ *ట్రాఫిక్ తో నో-ఫికర్ అనిపిస్తున్న సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం*

❖ *వెల్లు వెత్తుతున్న అభినందనలు*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఎస్ ఐ సాయిరాం ఉంటే ట్రాఫిక్ తో నో ఫికర్ అని ఆయన తీసుకునే చర్యలు అలా ఉంటాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ గా సాయిరాం వచ్చిన నాటి నుంచి తనదైన శైలిలో నిత్యం శ్రమిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తూ సిగ్నల్స్ లేని సూర్యాపేటకు తానే సిగ్నల్ గా మారాడు. ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడేందుకు త్వరితగతిన గమ్యాన్ని చేర్చేందుకు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై ఏ ఒక్క దగ్గర కూడా స్పీడ్ బ్రేకర్లు లేవని గుర్తించడంతో పాటు తానే స్వయంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడంతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే పట్టణంలోని 60 ఫీట్ల రోడ్లో నిత్యం కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని ఆ రోడ్డులో కూడా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల నుంచి తల్లిదండ్రుల నుంచి హర్యాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. మందుబాబులకు, వాహన కాగితాలు లేని వారికి చాలానాలు రాయడమే మా పని కాదని ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించడం కూడా మా బాధ్యతని బాధ్యతగా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం కు సూర్యాపేట ప్రజానీకం సలాం కొడుతుంది.

## నీటి సమస్యను పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ మాల కాలనీ, ఎస్సీ మాదిగ కాలనీ, సినిమా టాకీస్ కాలనీల ప్రజలు గత సంవత్సర కాలంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆ కాలనీవాసులు కాళీ బిందెలతో నిరసన తెలిపారు. అధికారులు నీటి సమస్యను పరిష్కరించడం కోసం తాత్కాలిక పనులు చేస్తున్నారు గాని శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో మంచినీటి సమస్య పరిష్కారం కావాలంటే గ్రామంలో కొత్తగా రెండు వాటర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టాలని, దానితో పాటు తక్షణమే గ్రామంలో అన్ని బజార్లకు మిషన్ భగీరథ నీరుని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా ఉన్నతాధికారులు తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే అధికారుల కార్యాలయాల ముందు కాళీ బిందెలతో నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పీడీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, పగిడిమర్రి శ్రీరాములు, గండమల్ల ఎల్లయ్య, మండల ప్రవీణ్, కట్ల సైదులు, నిమ్మల వెంకన్న, లక్ష్మి, హేమలత, సైదమ్మ, లక్ష్మి ప్రమోద్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలి

❖ *జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య*

**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనసముదాయంలోనిజిల్లావయోజనవిద్యకార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డిఆర్పిలు జనార్దన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**దశ, హుజురాబాద్ :** హుజురాబాద్‌కి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ కాట్రపల్లి గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో చదువుతున్న 68 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేసింది. మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే ఈ ప్లేట్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మరియు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం విద్యార్థుల కోసం చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కిరణ్మయి, ఉపాధ్యాయులు వి. తిరుపతిరెడ్డి, ఎం. బిక్షపతి, బి. భవాని, సహిదా సల్మా, సి.హెచ్. సౌజన్య, యాసీన్ బేగం,సి.ఆర్.పి మాదం రవిబాబు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమాదేవి, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్‌బాబు పాల్గొన్నారు

## జయశంకర్ స్మారకోపన్యాసం కరపత్రం ఆవిష్కరణ



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 24 హైదరాబాదులో జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ 14 వ స్మారకోపన్యాసం కరపత్రాన్ని శనివారం స్పందన డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అద్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో మదార్, ధర్మార్జున్, నాగారాజు, హరి, వేణు, దుర్గా ప్రసాద్, శంకర్, వినయ్, నర్సయ్య, బాషిపంగు సునీల్, గండూరి కృష్ణ, విజయ్ నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ హుజురాబాద్ నూతన నగర కమిటీ ప్రకటన




**దశ, హుజురాబాద్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో సంస్థ నూతన నగర కమిటీని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు పాల్గొన్నారు. అనంతరం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కమిటీలో నగర కార్యదర్శిగా కోయాల అంజి నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా అజయ్, కిరణ్, వినయ్, రంజిత్; సంయుక్త కార్యదర్శులుగా పెరుగు అభిలాష్, హరీష్, అభి; హాస్టల్ ఇన్‌ఛార్జిగా శివ, శనిగ రేపు దేవేందర్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, సభ్యులు పాల్గొన్నారు.

## మొదలైన గణనాథుల పండుగ సందడి



**దశ, తార్నాక:** వినాయక సంబరాలు సందడి మొదలైంది. ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న వేడుకలకు సంబంధించి వినాయక ఉత్సవాల నిర్వాహకులు నగర శివార్ల నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి పట్టణాలకు తరలిస్తున్నారు. తీరొక్క రూపాల్లో తయారు చేసిన విగ్రహాల తరలింపుతో నగరంలో సందడి నెలకొంది. లాలాపేట గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన బడా గణపతిని శనివారం భాజా భజంత్రీలతో తరలిస్తున్న నేపద్యంలో తార్నాక చౌరస్తాలో వినాయక పండగ వాతావరణం కనిపించింది. నిర్వాహకులు దానికి ముందుగా వెళుతూ ట్రాఫిక్ క్లియర్ చేస్తూ లాలాపేట వరకు భద్రంగా తరలించారు.

## సురవరం.. తన జీవిత కాలమంతా పేద ప్రజల కోసమే పని చేశారు..

❖ *సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి*



**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి ఫేజ్ 3 భూ పోరాట కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. అనంతరం రవీంద్ర చారి మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి తన జీవిత జీవిత కాలమంతా పేద ప్రజల కోసమే పని చేశారని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో దేశ చరిత్రలో నిలిచిపోయే పోరాటాలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు గర్వించదగ్గ వ్యక్తి సురవరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీరా హరిసింగ్ నాయక్, పల్లె నర్సింహా, సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, వెంకన్న, కేతరాజు నర్సింహా, వట్టి నవనీత, కాటి అరుణ, దాసరి ప్రసాద్, యేశాలి నర్సింహా, డోల రాములు, పుల్లయ్య, ఆవుల యాదగిరి, సైదులు, రమేష్ నాయక్, రాములు, నిరంజన్, గోపి, సుధాకర్, కారంపొడి, అశోక్ క్రాంతి, ప్రియా, అన్నపూర్ణ, నీలా, నర్సింహా, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు

❖ *రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్*



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుందని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుడకుడలో ఆ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసి మాట్లాడారు. ఎంతోమంది రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన నిరుద్యోగులు గత రెండేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల రేట్లు ప్రభుత్వం మూడు రేట్లు పెంచితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సామాన్య బిల్డర్లు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఆపకపోతే రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని చెప్పారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్ కు జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు, జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలాహోదరుడు, దేవత కిషన్ నాయకు జిల్లా ప్రధాన కార్యదర్శి, వెన్న శ్రీనివాస్ రెడ్డి, రియల్ ఎస్టేట్ జిల్లా ఉపాధ్యక్షుడు, sk బాబా, బండారు రాజా, జిల్లా కోశాధికారి పాల సైదులు,షేర్ సుధాకర్ రెడ్డి పంతంగి శ్రీనివాస్ గౌడ్, పంతంగి దశరథ, మధిరాల సతీష్, బొడ్ల రమేష్, నిరంజన్, శోభన్ రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంభంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, సారగండ్ల కోటేశు, తాండూ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

❖ *రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డుల పంపిణీ*



**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర లో గల తపాలా కార్యాలయంలో బీసీ నాయకులు పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, తుల మధుసూదన్, గజ్జెల్లి వెంకన్న, అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, రామిళ్ళ నరేందర్ న్యాయవాది, ఆరెందుల రాజేశం, రాగి రాజేష్, దగ్గురి రాజన్న తదితరులు పాల్గొన్నారు.